క్లుప్తంగా

13, 14 తేదీల్లో ప్రతిభా పోటీలు

డాబాగార్డెన్స్ : మిరాకిల్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 13, 14 తేదీల్లో కళా ఉత్సవ్ పేరిట ప్రతిభా పోటీలు నిర్వహించనున్నట్టు అకాడమీ డైరెక్టర్ మహ్మద్ షకీల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయం వేదికగా ఆ రెండు రోజులు సాయంత్రం 4.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు పోటీలు ఉంటాయని చెప్పారు. శాస్త్రీయ నృత్యం, కూచిపూడి, జానపద నృత్యం, వెస్ట్రన్ డ్యాన్స్, సినిమా పాటలు, మ్యూజిక్ ఇన్‌స్ట్రుమెంటల్, డ్రాయింగ్, పెయింటింగ్, పిల్లలకు ఫ్యాన్సీ డ్రెస్, పెద్దలకు వస్త్రాలంకరణ, గెటప్స్ పోటీలు ఉంటాయని చెప్పారు. పోటీలో పాల్గొనదలిచే వారు 9966485335కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత



సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులతో ఈవో శిరీష తదితరులు

డాబాగార్డెన్స్ : కనకమహలక్ష్మి దత్తత దేవాలయం అంబికాబాగ్ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఇటీవల జీవీఎంసీ నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు శనివారం ఆలయ ఈవో కె. శిరీష చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో శిక్షకుడు సురేష్, మాజీ ఏఈవో పి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

భారత్ వికాస్ పరిషత్ ప్రగతికి కృషి చేయాలి

డాబాగార్డెన్స్ : భారత్ వికాస్ పరిషత్ ప్రగతికి సభ్యులు కృషి చేయాలని బీవీపీ ప్రాంత అధ్యక్షుడు వంకాయల సన్యాసిరాజు (తాతాజీ) పిలుపునిచ్చారు. పాతనగరం ఆర్యవైశ్య యువజన సంఘం భవనంలో శనివారం పరిషత్ విశాఖ శాఖ ఆధ్వర్యంలో ×రాష్ట్రస్థాయిలో బీవీపీ శాఖలు–చేపట్టాల్సిన బాధ్యతలు${}^{\prime}$అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకునేందుకు భారతదేశ స్థాయిలో ఏర్పాటైన ఏకైక సంస్థ భారత్ వికాస్ పరిషత్ అని పేర్కొన్నారు. విశాఖ శాఖ అధ్యక్షుడు పంపాన వెంకటేశ్వరరావు, జాతీయ స్థాయి ప్రతినిధులు ధూలిపాల శాస్త్రి, రమేష్‌చంద్ర జైన్, ప్రాంతీయ స్థాయి ప్రతినిధులు ఎంవీవీ సత్యనారాయణ, డాక్టర్ అనురాధ, రాష్ట్ర సంస్కార్ ప్రముఖ్ ఎంవీ రాజశేఖర్ పాల్గొని భారత్ వికాస్ పరిషత్ జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు చేపడుతున్న సేవా కార్యక్రమాలు వివరించారు. ఝాన్సీలక్ష్మీబాయి శాఖ ప్రతినిధులు ఎంఎస్ఎల్ శైలజ, సత్యశ్రీ, విశాఖ శాఖ కార్యదర్శి పి. భాస్కరరావు, కోశాధికారి జీఎస్‌వీ మాణిక్యాలరావు, కొణతాల రాజు, సీహెచ్‌వీ సత్యనారాయణ, ఎస్. సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం పోర్టు కార్మికులకు మద్దతుగా నిరసనలు

డాబాగార్డెన్స్ : గంగవరం (అదాని) పోర్టు కార్మికుల పోరాటానికి మద్దతుగా సిటు నిరసనలు చేపట్టనుందని విశాఖ జిల్లా కమిటీ తెలిపింది. ఈ మేరకు శనివారం సిటు కార్యాలయంలో కమిటీ సభ్యులు తీర్మానం చేశారు. కార్మికుల పోరాటానికి మద్దతుగా 10న జిల్లా కేంద్రంగా గాంధీ విగ్రహం వద్ద సంఘీభావ కార్యక్రమం, 11 నుంచి 13 వరకు కార్మికుల పని ప్రదేశాల్లో ఆదాని యాజమాన్య నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపి కార్మికులకు సంఘీభావం తెలపనున్నారు. కార్మికుల డిమాండ్లు పరిష్కరించే దిశగా తగు చర్యలు చేపట్టాలని, అక్రమ కేసులు, బెదిరింపులు ఆపాలని, లేనిచో విశాఖ కార్మికవర్గాన్ని గంగవరం పోర్టు కార్మికులకు అండగా జిల్లా వ్యాప్త ఉద్యమం చేపడతామన్నారు. కార్యక్రమంలో సిటు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్, ఎస్. జ్యోతీశ్వరరావు, పి. మణి, రామస్వామి, అనసూయ, మేరీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



29వ వార్డులో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న సీతంరాజు సుధాకర్



చలువతోటలో వైఎస్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బోణి దేవ



బంగారుమెట్టలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు

మహానేతకు.. జేజేలు

- వాడవాడలా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమాలు
- మహానేత అందించిన ప్రేమను తలచుకుని అభిమానుల ఉద్వేగం

మహానేత వై.ఎస్. రాజశేఖరరెడ్డి జయంతిని పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. ఆయన అందించిన సేవలు, చేసిన అభివృద్ధికి ప్రజలు, నాయకులు నీరాజనాలు పలికారు. తండ్రి అడుగు జాడల్లో తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తూ సంక్షేమం, అభివృద్ధికి పాటు పడుతున్నారని కొనియాడారు.



39వ వార్డులో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి, కొల్లి సింహాచలం



సెయింట్ జోసెఫ్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న జాన్‌వెస్లీ, మన్యాల శ్రీనివాస్



39వ వార్డులో పేదలకు పండ్లు, నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మహ్మద్ సాధిక్

అల్లిపురం : దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు నియోజకవర్గంలో వైఎస్సార్ అభిమానులు, వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు.

32వ వార్డులో..

వైఎస్సార్‌సీపీ దక్షిణ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోణి దేవా ఆధ్వర్యంలో చలువతోటలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేశారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు మహిళా అధ్యక్షురాలు వాసుపల్లి బంగారమ్మ, బొడ్డేటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

33వ వార్డులో..

శ్రీ వెంకటేశ్వరమెట్ట శ్రీ వెంకట గౌరీ శంకర గ్రంథాలయం ఆవరణలో జేసీజే ఇన్‌చార్జి కర్రి నీలకంఠం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొన్నారు. ముందుగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వలంటీర్లు, ఆశ వర్కర్లకు ఫింగర్ డివైజెస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొడ్డేటి ప్రసాద్, 31వ వార్డు కార్పొరేటర్ బిపిన్ జైన్, వైఎస్సార్ పార్కు వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి రాజా పాత్రుడు, గ్రంథాలయ అధ్యక్షుడు భీశెట్టి శ్రీను, కార్యదర్శి శరగడం మోహన్‌రావు, కోరిబిల్లి త్రినాథ్, సూరిశెట్టి శ్రీను, కోరిబిల్లి ప్రసాద్, బుద్దా సన్యాసిరావు, బోణి దేవా పాల్గొన్నారు.

బంగారుమెట్టలో..

వార్డు అధ్యక్షుడు రంథి గోపికృష్ణ ఆధ్వర్యంలో వార్డులో బంగారుమెట్ట సచివాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకుడు సీతంరాజు సుధాకర్ సహకారంతో ఆర్పీలకు చీరలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆడారి వెంకట మహేష్, ఈశ్వరమ్మ, భీశెట్టి రాజు, మహ్మద్‌ఖాన్‌తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరవీధిలో..

వైఎస్సార్‌సీపీ టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుడు పాల శ్రీహరిరెడ్డి ఆధ్వర్యంలో సింగపూర్ ఎన్‌ఆర్‌ఐ ప్రతినిధి సహకారంతో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నీలాపు రమణారెడ్డి, నీలాపు అయ్యప్పరెడ్డి, చినిపిల్లి శ్రీనివాసరెడ్డి, ప్రసాదరెడ్డి, వెంకటలక్ష్మి, కణితి బ్రహ్మం, కొడమంచిలి శివ, పిల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

34వ వార్డులో..

వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో అచ్చియ్యమ్మపేట వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. మహిళా పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు లండా రమణ, లింగం శ్రీనివాసరావు, దూడ అప్పారావు, తాతబ్బాయి పాల్గొన్నారు.

29వ వార్డులో..

మహారాణిపేట : జీవీఎంసీ 29వ వార్డు కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు సీతంరాజు సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దండుబజార్ సచివాలయం దగ్గర జరిగిన కార్యక్రమంలో సుధాకర్ సుమారు 300 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. వృద్ధులకు అన్నదానం చేశారు. కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, బత్తి నవీన్, స్థానిక నాయకులు, మహిళలు, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు

రాజన్నకు ఘన నివాళి..

డాబాగార్డెన్స్ : మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా శనివారం రైతు దినోత్సవం నిర్వహించారు. నియోజకవర్గ పరిధి పలు ప్రాంతాల్లో మహానేత విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు పండ్లు, రొట్టెలు, స్వీట్లు పంచిపెట్టారు. వృద్ధాశ్రమాల్లో ఉదయం టిఫెన్, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పేద వృద్ధ మహిళలకు చీరలు అందజేశారు. నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, మత్స్యకార డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, పార్టీ నాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ్, క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ, పార్టీ సీనియర్ నాయకుడు సీతంరాజు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. 29వ వార్డు అధ్యక్షుడు పీతల వాసు నేతృత్వంలో జగదాంబ జంక్షన్ వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్ నేతృత్వంలో జిల్లా పరిషత్ సమీపాన గల సెయింట్ జోసెఫ్ వృద్ధాశ్రమంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ, జోనల్ ఇన్‌చార్జి తుల్లి చంద్రశేఖర్ పాల్గొని వృద్ధులకు పండ్లు, బ్రేక్‌ఫాస్ట్ అందజేశారు. 36వ వార్డు అధ్యక్షుడు మాసిపోగు రాజు నేతృత్వంలో ఏవీఎన్ కళాశాల డౌన్ రోడ్డులో గల ప్రేమసమాజం కుష్టు నివారణ కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వార్డు నాయకులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు వైఎస్సార్ చేసిన సేవలు మరువలేనివి..

మహానేత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి క్రైస్తవులకు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అద్దేపల్లి రవిబాబు నేతృత్వంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి డేవిడ్‌రాజు, జాన్సన్, శంకరరావు, సత్తిరాజు, రూప, దేవి, సోనీ, పెంటారావు, అరుణ్‌కుమార్, ప్రకాష్ పాల్గొన్నారు.

పేదల పక్షపాతి దివంగత నేత వైఎస్ఆర్..

జగదాంబ : మహానేత రాజశేఖర్‌రెడ్డి జయంతి జీవీఎంసీ 35వ వార్డు పూర్ణామార్కెట్ జంక్షన్‌లో కార్పొరేటర్ విల్లూరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొని గాజులవీధిలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. దుర్గాలమ్మ దేవస్థానం చైర్మన్ నాయిని మల్లిబాబు, ధర్మకర్తలు మంగరాజు, రమణమ్మ, గౌరీశంకర్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాజన్న రాజ్యం నడుస్తోంది..

జగదాంబ : ఆంధ్రరాష్ట్రం రాజన్న రాజ్యంగా నడుస్తుందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. శనివారం జీవీఎంసీ 39వ వార్డులో కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. పేదలకు పండ్లు, చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ, ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ సాబీర్‌బేగం, వైఎస్సార్‌సీపీ నాయకులు తిత్తి కృష్ణ, సలీం, విజయ్, శ్రీను, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

షాదీఖానా వద్ద..

జగదాంబ: జీవీఎంసీ 39వ వార్డు షాదీఖానాలో మహానేత రాజశేఖర్‌రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ మహ్మద్ సాధిక్ పాల్గొని మాట్లాడుతూ వైఎస్సార్ కల్పించిన రిజర్వేషన్లతో ముస్లింలు డాక్టర్లుగా, ఇంజినీర్లుగా, లాయర్లుగా ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారన్నారని గుర్తు చేశారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. డీన్ షాదీఖానా కమిటీ సభ్యులు ఉస్మాన్, సలీం, ముసివుల్లా, దిల్షాద్, సిమాన్ భాష, మహ్మద్ భాష, దురానిఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార, వాడబలిజ నాయకుల ఆధ్వర్యంలో..

జగదాంబ : మత్స్యకార, వాడబలిజ నాయకుల ఆధ్వర్యంలో దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి జీవీఎంసీ 39వ వార్డు కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాధిక్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వైఎస్సార్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. పేదలకు పండ్లు, బియ్యం, కూరగాయలు పంపిణీ చేశారు. బొడ్డు అప్పారావు, కండిపల్లి నర్సింగరావు, మహ్మద్ మోతీ అహాద్, అర్జిల్లి మసేను, రామోలు చిన్న, దూడ తాతారావు, వలిశెట్టి సత్యవేణి, మత్స్య రాణి, కదిరి రాజు, చేపల గంటమ్మ, నాయుడు, భాషా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు భారతరత్న ఇవ్వాలి..

జగదాంబ : దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి భారతరత్న ఇవ్వాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. శనివారం మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని 35వ వార్డు పూర్ణామార్కెట్ జంక్షన్‌లో వార్డు అధ్యక్షుడు అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. యువజన విభాగం కార్యదర్శి ఆదివిష్ణురెడ్డి, పుష్ప, రవికుమార్, మహ్మద్ అలి, శివ, బత్తులరాము, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్..

కంచరపాలెం : దివంగత నేత వైఎస్సార్ జయంతి 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, సీనియర్ నాయకుడు కోడిగుడ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జరిగింది. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రక్తదానం చేసిన యువతకు సర్టిఫికెట్లు అందజేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే జ్ఞానాపురం బాబుకాలనీలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గవర రమణ వృద్ధులకు పండ్లు, రొట్టెలు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ధనలక్ష్మి, జ్యోతి, దాసు, వేళంగిణీరావు, జోజిబాబు, భారతి, కనక, భవాని, గౌరీ, పద్మ, లీలా, తదితరులు పాల్గొన్నారు.

వేమన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

సీతమ్మధార : దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు శనివారం ఆశీలమెట్టలోని వేమన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు నీలాపు వివేకానందరెడ్డి డి.నారాయణరెడ్డి, నాగేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్తి రామకృష్ణరెడ్డి, ప్రొఫెసర్ టి.తిమ్మారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోర కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ ప్రభుత్వ అధికారుల అధ్యక్షుడిగా నియమితులైన సత్తి నాగేశ్వరరెడ్డి, ఎంఈఎస్ కాంట్రాక్ట్ అసోషియేషన్ అధ్యక్షుడిగా నియమితులైన గొందేశి వెంకటరెడ్డిని వేమన మందిరంలో అనపర్తి మాజీ ఎమ్మెల్యే శేషారెడ్డి ఘనంగా సత్కరించారు.



అచ్చియ్యమ్మపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి, పద్మావతి



ప్రేమసమాజం కుష్టు నివారణ కేంద్రంలో వృద్ధులకు పండ్లు, అల్పాహారం అందజేస్తున్న మాసిపోగు రాజు



35వ వార్డులో పళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి



41వ వార్డులో రక్త దానం చేసిన యువతకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న నాయకులు



వైఎస్సార్‌కు నివాళులు అర్పిస్తున్న వేమన సంక్షేమ సంఘం నాయకులు

మదిని దోచిన చిత్ర గీతాలు



చిత్రగీతాలు ఆలపిస్తున్న గాయనీ గాయకులు

డాబాగార్డెన్స్ : నగరానికి చెందిన శ్రీదేవి మహానటి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో 'ప్రేమ బృందావనం' పేరిట సినీ సంగీత విభావరి నిర్వహించారు. రాము, రమణి పాడిన ముందరున్నా చిన్నదాన్ని.. సింగర్ రాజు, కవిత పాడిన నిలగిరి చల్లన.. ఏపీ నాగేశ్వరరావు, సాత్విక పాడిన పూజలకు వేళాయెరా..., హేమంత్, సుజాత పాడిన కొత్తగా రెక్కలొచ్చినా..., అభినయ, కందర్ప రాధ పాడిన కొంతకాలం కొంత కాలం..., నెహ్రూ పాడిన వివాహ భోజనంబు వంటి ప్రజాదరణ పొందిన చిత్ర గీతాలు ప్రేక్షకులను అలరించారు. ముందుగా కళారంగ ప్రముఖుడు కొణతాల రాజు, ఫణిస్వామి కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఘంటసాల క్రీడా సాంస్కృతిక సంఘం వ్యవస్థాపకుడు చెన్నా తిరుమలరావు, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సన్‌మూర్తి, ప్రముఖ వ్యాఖ్యాతలు పి. రాజేంద్రప్రసాద్, పి. అభిషేక్, విజయరమణి, సంస్థ గౌరవ అధ్యక్షుడు జేఎంఆర్ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



ఏయూలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

ఏయూక్యాంపస్: ఏయూలోని వైఎస్సార్ విగ్రహం వద్ద టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి కేక్ కట్‌చేసి వేడుకలు ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, విద్యార్థి విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ రెల్ల జానకీరామ్, విశాఖ విద్యార్థి విభాగం అధ్యక్షుడు నమ్మి లక్ష్మణ్, ఏయూ నాయకులు నిషేక్, జగన్, నిఖిల్, డాక్టర్ బి.వి.రమణారెడ్డి, రామచంద్ర, త్రినాథ్‌రెడ్డి, రాంబాబు, లక్ష్మణ్‌రెడ్డి, మంగరాజు, వైఎస్సార్ అభిమానులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఆగస్టు 16 నుంచి సీపీఐ బస్సుయాత్ర



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు నాగేశ్వరరావు, సత్యనారాయణమూర్తి

అల్లిపురం: వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు బీజేపీ ప్రభుత్వం ఉమ్మడి పౌరస్మృతిని తెరపైకి తీసుకొచ్చిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, జేవీ సత్యనారాయణమూర్తి విమర్శించారు. అల్లిపురంలోని సీపీఐ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. కర్ణాటక ఎన్నికల్లో పరాభవం తర్వాత దేశంలో బీజేపీ గ్రాఫ్ పడిపోతున్న విషయాన్ని ఆ పార్టీ నాయకత్వం గ్రహించి.. ఎన్‌డీఏ సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండను ఆపలేని ప్రధాని మోదీ ఉక్రెయిన్, రష్యాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని అపుతాననడం విడ్డూరంగా ఉందన్నారు. అబద్ధాలు, కుట్రలతో వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు మోదీ పన్నాగం పన్నుతున్నారని దుయ్యబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఆగస్టు 16న కూర్మన్నపాలెం దీక్ష శిబిరం వద్ద బస్సుయాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి సెప్టెంబర్ 6న తిరుపతిలో ముగుస్తుందని వివరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, సీఎస్ క్షేత్రపాల్ పాల్గొన్నారు.

'ప్రజాసంకల్ప యాత్ర' పుస్తకావిష్కరణ

ఏయూ క్యాంపస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గతంలో చేసిన ప్రజాసంకల్ప యాత్రను పుస్తక రూపంలో ఆంధ్రా యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం ఆచార్యుడు డాక్టర్ పేటేటి ప్రేమానందం తీసుకొచ్చారు. దీనిని శనివారం టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సాగిన ప్రజాసంకల్ప యాత్రకు సంబంధించిన సమస్త సమాచారాన్ని అందించే పుస్తకంగా దీనిని రచయిత తీర్చిదిద్దారు. కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఉచితంగా ధ్రువపత్రాలు



అవగాహన కల్పిస్తున్న రామానంద్

డాబాగార్డెన్స్ : జగనన్న సురక్షతో ఉచితంగా ధ్రువపత్రాలు పొందవచ్చని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షుడు, దక్షిణ నియోజకవర్గ మండల ఇన్‌చార్జి దొడ్డి రామానంద్ పేర్కొన్నారు. 32వ వార్డులో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని, అవసరమైన ధ్రువపత్రాలు ఉచితంగా పొందవచ్చని అవగాహన కల్పించారు. ఎంఎల్‌వో కోదండరామ్ సురక్ష కార్యక్రమ వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలో బోని దేవా, బొడ్డేటి కిశోర్, కృష్ణవేణి, శ్రీనివాసరెడ్డి, మళ్ల కోటి, పిలక మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



సీజనల్ వ్యాధులపై సమీక్షిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు

మహారాణిపేట: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆదేశించారు. రేసవానిపాలెంలోని శాఖ కార్యాలయంలో శనివారం పలు జాతీయ కార్యక్రమాలపై ఆయన జూమ్ మీటింగ్, టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం డీఎంహెచ్‌వో మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముండటంతో అధికారులు తగని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ నెల 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలని సూచించారు. కుటుంబ నియంత్రణ, తాత్కాలిక పద్ధతులు, గర్భనిరోధక మాత్రలు, శాశ్వత పద్ధతుల్లో వ్యాసెక్టమీ, ట్యూబెక్టమీ పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ నివారణ అధికారి డాక్టర్ పూర్ణేంద్రబాబు, నోడల్ అధికారి డాక్టర్ ఎస్.రమారెడ్డి, డాక్టర్ కృష్ణవేణి, తులసి, జిల్లా మీడియా విస్తరణాధికారి బి.నాగేశ్వరరావు, ఇతర ప్రోగ్రాం అధికారులు మరియమ్మ, హర్ష, శారద, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

'అగ్రిగోల్డ్'కు వ్యతిరేకంగా ఛలో విజయవాడ

డాబాగార్డెన్స్ : అగ్రిగోల్డ్ యాజమాన్యం బినామీ ఆస్తులు విక్రయిస్తూ.. బినామీ కంపెనీలు పెడుతోందని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు ఆరోపించారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం నిర్వహించిన రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అగ్రిగోల్డ్ యాజమాన్యం కస్టమర్లు, ఏజెంట్లను దారుణంగా మోసగించిందన్నారు. బాధితుల సమస్య పరిష్కారం కోసం ఆగస్టు 15 వరకు ప్రభుత్వానికి సమయం ఇస్తున్నామని, ఆలోగా సమస్యను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఆగస్టు 30న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించనున్నట్టు చెప్పారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, జనసేన పార్టీ నాయకుడు రఘు, నాయుడు, తిరుపతిరావు, కేఎంరావు, మంగరాజు, డాక్టర్ సీతల్, పాత్రుడు, కోటేశ్వరరావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పలు రైళ్లు రీషెడ్యూల్

తాటిచెట్లపాలెం: ఆయా స్టేషన్లలో శనివారం పలు రైళ్లు ఆలస్యంగా బయల్దేరినట్లు వాల్తేర్ డివిజన్ అధికారులు తెలిపారు. హౌరా–సికింద్రాబాద్ (12703) ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్, హౌరా–తిరుపతి (20889) హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్, హౌరా–ఎర్నాకుళం (22877) అంత్యోదయ ఎక్స్‌ప్రెస్, షాలిమార్–చెన్నై సెంట్రల్ (12841) కోరమండల్ ఎక్స్‌ప్రెస్, చెన్నై సెంట్రల్–షాలిమార్ (12842) కోరమండల్ ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం– లోకమాన్యతిలక్ టెర్మినస్ (18519) ఆలస్యంగా బయలుదేరాయి.